క్లుప్తంగా

ధ్రువీకరణ పత్రాల స్వీకరణ



మునుగోడు ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రాజగోపాల్‌రెడ్డి



నకిరేకల్ ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం స్వీకరిస్తున్న వేములవీరేశం

అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఘన విజయం సాధించడంతో తిప్పర్తి మండలం ఇండ్లూరు గ్రామంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేరం వెంకన్న, ఏపూరి ఇసాకా, ఏపూరి ఆనంద్, పేరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం విజయం సాధించడాన్ని హర్షిస్తూ చిట్యాలలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు విజయోత్సాహంతో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి మాట్లాడుతూ వేముల వీరేశం విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, మారగోని ఆంజనేయులు, పిశాటి భీష్మారెడ్డి, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, ఇబ్రహీం, కోమటిరెడ్డి రాంరెడ్డి, జిట్ట చంద్రకాంత్, సాగర్ల గోవర్ధన్, కుక్కల మోహన్, బోడ స్వామి, పోకల యేసు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : సంబరాల్లో పాల్గొన్న నాయకులు



చిట్యాలలో నినాదాలు చేస్తున్న నాయకులు



తిప్పర్తి మండలంలో ..



గట్టుప్పల్‌లో...

నార్కట్‌పల్లి : నకిరేకల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని నల్లగొండ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, అచ్చాలు, యానాల రాంరెడ్డి, వేముల నర్సింహ, సత్తయ్య, ఇరుకుల భిక్షమయ్య, శిలువేరు గిరి, తోడుసురి నర్సింహ, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, పుల్లెంల శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, శంకర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో చండూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో కలిమికొండ జనార్దన్, పున్న ధర్మేందర్, ఇరిగి వెంకటేశం, భీమనపల్లి శేఖర్, బూతరాజు వేణు, శ్రీకాంత్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో..

ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపొందడంతో గట్టుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్తయ్య, దండు యాదగిరిరెడ్డి, నామని జగన్నాథం, నామని బుచ్చయ్య, భీమగాని మల్లేశం, సామల యాదయ్య, ఆది, బండారు అంజయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై గెలుపొందడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, రాందాసు శ్రీనివాస్, వెన్నమనేని రవీందర్‌రావు, మేతరి యాదయ్య, కొడాల వెంకట్‌రెడ్డి, మెండు దీపికరెడ్డి, మాస చంద్రశేఖర్, కొడాల అల్వాల్‌రెడ్డి, సింగం సత్తయ్యయాదవ్, రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి, వెంకటంపేట బాలయ్య, కొట్టం శ్రీనివాస్, గొర్రె నర్సింహ పాల్గొన్నారు.

కోమటిరెడ్డికి జన నీరాజనం



స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- కౌంటింగ్ కేంద్రానికి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- దుప్పలపల్లి నుంచి నల్లగొండ సెంటర్ వరకు భారీ ర్యాలీ

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుప్పలపల్లిలోని కౌంటింగ్ కేంద్రం వద్దకు భారీగా తరలివచ్చారు. అక్కడి నుంచి నల్లగొండ పట్టణానికి వచ్చే క్రమంలో అడుగడుగునా పార్టీ శ్రేణులు జననీరాజనం పలికారు. ప్రజలంతా దుప్పలపల్లి నుంచి గడియారం సెంటర్ వరకు రోడ్ల మీదకు వచ్చి కోలాటాలు, డీజే డ్యాన్స్‌లతో హుషారెత్తించారు. కలెక్టరేట్ వద్దకు రాగానే అభిమానులు భారీ క్రేన్ సహాయంతో గజమాలను తెచ్చి కోమటిరెడ్డిని సత్కరించారు. అనంతరం గడియారం సెంటర్‌లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి తనపై భారీ బాధ్యతను మోపారని అన్నారు. నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. తాను అందుబాటులో ఉంటూ ఒక కేంద్రం ఏర్పాటు చేస్తానని, అక్కడికి వచ్చి సమస్యలను వివరిస్తే పరిష్కరిస్తానన్నారు. సీఎం కేసీఆర్ అమరుల త్యాగాలు విస్మరించాడని ఆరోపించారు. అమరుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఒక్కో కుటుంబానికి 250గజాల ఇంటి స్థలంతో పాటు పక్కా ఇంటి నిర్మాణం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రకాశంబజార్‌లో డివైడర్‌ను తొలగించి పాత కలెక్టరేట్‌లో పార్కింగ్‌ను ఏర్పాటు చేయిస్తానని, జర్నలిస్టులకు తన హయాంలోనే 5ఎకరాల స్థలాన్ని మంజూరు చేయించానని, ఆ స్థలంలోనే పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గడియారం సెంటర్‌లోని శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో వేముల వీరేశానికి పట్టం

- 68,839 ఓట్ల మెజార్టీతో ఘన విజయం
- అన్ని రౌండ్లలో ఆధిక్యత

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై 68,839 ఓట్ల మెజార్టీతో వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలిచారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దుప్పలపల్లిలో గల ఎఫ్‌సీఐ గోదాంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, చిట్యాల, కేతేపల్లి, రామన్నపేట, కట్టంగూరు, నార్కట్‌పల్లి మండలాల్లో మొత్తం ఓటర్లు 2,50,547 మంది ఉన్నారు. 305 పోలింగ్ కేంద్రాల్లో 2,17,147 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా మరో 1886 మంది ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి మొత్తం 2,19,065 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

22 రౌండ్లలో లెక్కింపు

నకిరేకల్ స్థానం నుంచి 23 మంది బరిలో ఉండగా ప్రధానంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొంది. అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం ఆధిక్యత కనబరిచారు. 14 టేబుల్స్ మీద 22 రౌండ్లల్లో లెక్కింపు ప్రారంభించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొదటి రౌండ్ రామన్నపేట మండలం నుంచి ప్రారంభమై చివరి రౌండ్ కేతేపల్లి మండలం లెక్కింపుతో ముగిసింది. అన్ని మండలాల్లో కాంగ్రెస్ ఆధిక్యత చూపడంతో వీరేశంకు 68,839 మెజార్టీ వచ్చింది. ఇక పోస్టల్ బ్యాలెట్‌లతో కలుపుకుని వేముల వీరేశంకు 1,33,540 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 64701 ఓట్లు వచ్చాయి. తన సమీప ప్రత్యర్థి చిరుమర్తి లింగయ్యపై వేముల వీరేశం 68,839 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

నకిరేకల్ నియోజకవర్గంలో అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లు

వేముల వీరేశం (కాంగ్రెస్)	1,33,540
చిరుమర్తి లింగయ్య (బీఆర్‌ఎస్)	64,701
నకిరేకంటి మొగిలయ్య (బీజేపీ)	5,668
బొజ్జ చిన వెంకులు (సీపీఎం)	3,238
మేడి ప్రియదర్శిని(బీఎస్పీ)	2,603
నూనె వెంకటస్వామి(బీఎల్ఎఫ్)	251
పురం సంతోష్ కుమార్ (మన తెలంగాణ రాష్ట్రీయ సమాఖ్య)	341
మేడి నరేష్ (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా)	215
మేడి సంతోష్ (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ)	120
పందిరి విజయ్‌కుమార్ (యుగతులసి పార్టీ)	334
పూర వేణు (జనశంఖారావం)	454
యాతాకుల వెంకన్న (ధర్మసమాజ్ పార్టీ)	555
ఇండిపెండెంట్ అభ్యర్థులు..	
కట్ట శ్రీనివాస్	206
కదిరె కిరణ్‌కుమార్	780
బోడ అశ్విన్‌కుమార్	553
గంటెపాక స్వామి	629
పనికెర లోకేష్	699
పెదమాయ మధు	580
బండారి రాజు	199
సింగపాక సురేష్	353
కుందకురి నరేష్	714
కొమ్ము శోభారాణి	672
చింతమల్ల రాంబాబు	659
నోటా	969
చెల్లని ఓట్లు	32

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ విజయం

- 54,332 ఓట్ల ఆధిక్యం
- గత విజయాల కంటే ఈసారి అత్యధిక మెజార్టీ

నల్లగొండ: నల్లగొండ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఘన విజయం సాధించారు. గతంలో కంటే అత్యధిక మెజార్టీతో కోమటిరెడ్డి గెలుపొందారు. ఆదివారం నల్లగొండలోని దుప్పలపల్లి సమీపంలో గల ఎఫ్‌సీఐ గోదాంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. నల్లగొండ నియోజకవర్గంలో మొత్తం 32 మంది అభ్యర్థులు పోటీలో నిలవగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54,332 ఓట్ల మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిపై ఘన విజయం సాధించారు.

నల్లగొండ నియోజకవర్గంలో అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లు

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (కాంగ్రెస్ పార్టీ)	1,07,405
కంచర్ల భూపాల్‌రెడ్డి (బీఆర్‌ఎస్)	53,073
పిల్లి రామరాజు (ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ)	27096
మాదగాని శ్రీనివాస్‌గౌడ్ (బీజేపీ)	7828
ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డికి (సీపీఎం)	1439
జి.వెంకటలక్ష్మయ్య (ఇండిపెండెంట్)	977
పి. శంకరయ్య (ధర్మసమాజ్ పార్టీ)	877
ఇండిపెండెంట్ అభ్యర్థులు..	
గోలి సైదులు	725
గూడపురి సంజీవ	404
గుంటోజు వెంకటాచారి	384
చొల్లేటి ప్రభాకర్	245
మారం వెంకటరెడ్డి	220
కందిమల్ల భాస్కర్	209
సయ్యద్ అఫ్రోజ్	175
కంచర్ల ఆనంద్‌రెడ్డి (అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ పార్టీ)	373
పగడాల భిక్షపతి (భారత చైతన్య యోజన పార్టీ)	170
మెరుగు వెంకటేశం (యుగ తులసి పార్టీ)	165
సోమారపు సత్యనారాయణ	156
మహ్మద్ మాజిద్	141
చింతకింది స్వామికుమార్	136
వల్కి క్రాంతికుమార్	128
పొట్టబత్తుల సైదులు	124
సూరారపు పరమేష్	116
కోటి నూనె	103
గోపాల స్వామి (జనతా కాంగ్రెస్)	101
చెడుబుద్ధి రమేష్ (ప్రజా ఏక్తా పార్టీ)	94
టి.సంతోష (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ)	78
బాలిశెట్టి వెంకటేశ్వర్లు	59
మహ్మద్ నజీర్	49
తన్నీరు యాదయ్య	43
జెనిగాల రాములు యాదవ్	33
నోటా	901

నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థికే 'పోస్టల్' ఓట్లు అధికం

నల్లగొండ: నల్లగొండ నియోజక వర్గంలో మొత్తం 4,548 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు వచ్చాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అత్యధికంగా 3,232 ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డికి 672, బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాసగౌడ్‌కు 275, సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డికి 36 ఓట్లు వచ్చాయి. కాగా ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజుకు 258 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి పి.శంకరయ్యకు 33, స్వతంత్ర అభ్యర్థి గుంటోజు వెంకటాచారికి 1, ఆలిండియా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కంచర్ల ఆనందరెడ్డికి 4, యుగతులసి పార్టీ అభ్యర్థి మెరుగు వెంకటేష్‌కు 3, స్వతంత్ర అభ్యర్థులు సోమారపు సత్యనారాయణకు 1, పొట్టబత్తుల సైదులుకు 1, సూరారపు పరమేష్‌కు 1, కోటి నూనెకు 1 ఓటు రాగా ప్రజాఏక్తా పార్టీ చెడుబుద్ధి రమేష్‌కు 2 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. కాగా నోటాకు 28 ఓట్లు వచ్చాయి.

అవినీతి సొమ్మును వెలికితీస్తాం

- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : కేసీఆర్ కుటుంబం పదేళ్లుగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర ఖజానాలోని లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి ందని, ఆ అవినీతి సొమ్మును త్వరలోనే వెలికితీస్తామని మునుగోడు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో గెలుపొందిన అనంతరం ఆయన మునుగోడు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఎన్నికల ఫలితాలతో తన లక్ష్యం నేరవేరిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి కంటే నేడు అధికంగా ఆనందంగా ఉందన్నారు. తనగొంతులో ప్రాణం ఉన్నత వరకు మునుగోడు గడ్డను వీడనన్నారు. త్వరలో మంత్రి పదవి పొంది మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి, నారబోయిన రవి, మేకల ప్రమోద్‌రెడ్డి, బూడి లింగయ్యయాదవ్, జాల వెంకన్న యాదవ్, జిట్టగోని యాదయ్య, పందుల భాస్కర్. బీసం విజయ్, జడిగం అమర్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడులో విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న రాజగోపాల్ రెడ్డి

'నకిరేకల్' పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ హవా

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల లెక్కింపు 22 రౌండ్‌లలో కొనసాగింది. 14 టేబుల్స్ కేటాయించారు. అన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ ఆధిక్యం పెరుగుతూ వచ్చింది. నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల ఓట్ల లెక్కింపు 1 నుంచి 10 రౌండ్ల వరకు కొనసాగింది. ఇందులో ఇరు పార్టీలు నువ్వా.. నేనా అన్నట్లు సమానంగా రాగా 11వ రౌండ్ నుంచి కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో కౌంటింగ్ జరగడంతో కాంగ్రెస్‌కు ఆధిక్యం వచ్చింది.

1918 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

నకిరేకల్ నియోజకవర్గంలో 1886 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. వేముల వీరేశం (కాంగ్రెస్-1355), చిరుమర్తి లింగయ్య (బీఆర్‌ఎస్-365), నకిరేకంటి మొగిలయ్య (బీజేపీ-81), బొజ్జ చిన వెంకులు (సీపీఎం-23), మేడి ప్రియదర్శిని (బీఎస్పీ-41), నూనె వెంకటస్వామి (బీఎల్ఎఫ్-1), పురం సంతోష్‌కుమార్ (మన తెలంగాణ రాష్ట్రీయ సమాఖ్య-0), మేడి నరేష్, (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా-0), మేడి సంతోష్‌కుమార్ (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ-0), పందిరి విజయ్‌కుమార్(యుగతులసి పార్టీ-1), పూర వేణు (జన శంఖారావం-0), యాతాకుల వెంకన్న (ధర్మసమాజ్ పార్టీ-06), ఇండిపెండెంట్ అభ్యర్థులు కట్ట శ్రీనివాస్-0, కదిరే కిరణ్‌కుమార్-02, బొడ అశ్విన్‌కుమార్-0, గంటెపాక స్వామి-0, పనికెర లోకేష్-01, పెదమాయ మధు-01, బండారి రాజు-0, సింగపాక సురేష్-0, కుందుకూరి నరేష్-1, కొమ్ము శోభారాణి -0, చింతమల్ల రాంబాబు-0, నోటా-8 ఓట్లు పోలయ్యాయి. 32 చెల్లని ఓట్లు నమోదయ్యాయి.

మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి జయకేతనం

- మొత్తం ఓట్లు 2,52,699
- పోలైన ఓట్లు 2,32,759
- రాజగోపాల్‌రెడ్డి సాధించిన ఓట్లు 1,19,624,
- మెజార్టీ 40,590 ఓట్లు
- కూసుకుంట్లకు పోలైన ఓట్లు 79,034,
- నోటాకు 849, చెల్లని ఓట్లు 57

చౌటుప్పల్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 39 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేశారు. వీరిలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థుల నడుమ పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 40వేల 590 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాగా నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,52,699 ఉండగా అందులో 2,32,759 ఓట్లు పోలయ్యాయి. వాటిలో నోటాకు 849 నమోదు కాగా 57ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి.

మునుగోడు నియోజకవర్గంలో అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లు

అభ్యర్థి పేరు, పార్టీ	పోలైన ఓట్లు
కె.రాజగోపాల్‌రెడ్డి (కాంగ్రెస్)	119624
కె.ప్రభాకర్‌రెడ్డి (బీఆర్‌ఎస్)	79034
సీహెచ్.కృష్ణారెడ్డి (బీజేపీ)	22319
డి.నర్సిరెడ్డి (సీపీఎం)	2351
ఏ.వెంకటేశం (బీఎస్పీ)	62
ఏ.వేణుకుమార్ (బీఎల్పీ)	222
ఈ.గాలయ్య (డీఎస్పీ)	1708
కె.ప్రభాకర్‌రెడ్డి (ఏడీఆర్‌పీ)	368
కె.వి.గౌడ్ (ఎస్‌జేపీఐ)	167
కె.శివకుమార్ (యుగతులసి)	150
కెఎస్.ప్రజాపతి (ఎన్‌ఎన్‌కె పార్టీ)	164
జె.కృష్ణ (టీఆర్ సమితి)	117
నర్సింహ్మగిరి (బీఆర్‌సోషలిస్ట్)	128
ఎన్.సురేష్ (బీఆర్ పార్టీ)	271
బి.నరేష్ (ఎన్‌సి పార్టీ)	704
ఏ.శ్రీనివాస్‌వాసులు (బీసీవై పార్టీ)	1085
ఏ.వెంకటేశ్వర్లు (స్వతంత్ర)	915
ఏ.సికిందర్‌నాయక్ (స్వతంత్ర)	344
యు.మల్లేష్ (స్వతంత్ర)	217
కె. చందర్ (స్వతంత్ర)	116
కె. యాదయ్య (స్వతంత్ర)	91
కె. వెంకటయ్య (స్వతంత్ర)	47
కె. యాదయ్య (స్వతంత్ర)	31
జి. విజయ్‌కుమార్ (స్వతంత్ర)	187
సిహెచ్.శివకుమార్ (స్వతంత్ర)	63
డి. పరశురాం (స్వతంత్ర)	51
నరేంద్ర.వి (స్వతంత్ర)	49
నర్రి.స్వామి (స్వతంత్ర)	47
పి. వినోద్‌కుమార్ (స్వతంత్ర)	220
బి. వెంకటయ్య (స్వతంత్ర)	151
బీవీఆర్ (స్వతంత్ర)	345
ఎం. వెంకటేశ్వర్లు (స్వతంత్ర)	345
ఎం. చందు (స్వతంత్ర)	392
కుమార్.ఎం (స్వతంత్ర)	311
వై. పరమేష్ (స్వతంత్ర)	89
వి. వెంకట్‌రెడ్డి (స్వతంత్ర)	57
సత్యనారాయణ.ఆర్ (స్వతంత్ర)	17
సత్తయ్య (స్వతంత్ర)	40
ఏ.హరిప్రసాద్ (స్వతంత్ర)	200

'మునుగోడు' పోస్టల్ ఓట్లలో కాంగ్రెస్‌దే ఆధిక్యం

మునుగోడు: నియోజకవర్గంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల అధికారులు పోస్టల్ ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వగా అందులో కాంగ్రెస్ పార్టీకి అధికంగా ఓట్లు వచ్చాయి. మునుగోడు నియోజకవర్గంలోని 7 మండలాల్లో మొత్తం 1507 ఓట్లు పోల్ కాగా అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 843, బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి-391, బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి-161, సీపీఎం అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి -22, స్వతంత్ర అభ్యర్థులు ఆలె వెంకటేశం-0, అవ్వారి వేణు-3, ఏరుపుల గాలయ్య-11, కట్ట ప్రభాకర్ రెడ్డి-4, కె.వి గౌడ్ -0, కొలిశెట్టి శివకుమార్ -1. కంభంపాటి సత్యనారాయణ-3, జినుకల కృష్ణ-2, గిరి నర్సింహ-0, నూనె సురేష్-0, బొల్లేపల్లి నరేష్-1, అచ్చన శ్రీనివాసులు-1, ఆరూరి వెంకటేశ్వర్లు-0, అగోతు సుఖేందర్ నాయక్-0, ఊదరి మల్లేష్-0, కరంటోతు చంద్ర-0, కిన్నెర యాదయ్య-0, కొత్త వెంకటయ్య-0, కొరే యాదయ్య-0, గాలెంక విజయ్ కుమార్-0, చెర్కు శివకుమార్-0, దేపావత్ పరుశురామ్ నాయక్-0, వేముల నరేందర్-0, నర్రి స్వామి-0, పల్లేటి వినోద్ కుమార్-0, బుషిపాక వెంకటయ్య-0, బీవీఆర్-1, మాదగోని వెంకటేశ్వర్లు గౌడ్-0. మెగావత్ చందు-0, మొద్దు కుమార్-1, ఎర్ర పరమేష్-0, వంగాల వెంకట్ రెడ్డి-0, రాపోలు సత్యనారాయణ-0, అనంత శ్రీనయ్య-0, అంతటి పరమేష్ గౌడ్-0, చెల్లని ఓట్లు-57 నోటా-5 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి 452 ఓట్ల ఆధిక్యం లభించింది.

వీరేశానికి ఘన స్వాగతం



సంబరాల్లో పాల్గొన్న వేముల వీరేశం, నేతి విద్యాసాగర్ తదితరులు

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం విజయం సాధించడంతో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీశ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. నల్లగొండలో కౌంటింగ్ పూర్తయిన తర్వాత నకిరేకల్‌కు ఆదివారం రాత్రి విచ్చేసిన వేముల వీరేశంకు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పద్మనగర్ జంక్షన్ వద్ద ఘన స్వాగతం పలికారు. పద్మనగర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ పన్నాలగూడెం వరకు చేరుకుంది. శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, దైద రవీందర్, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, బోళ్ల వెంకట్‌రెడ్డి, గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య, యానాల లింగారెడ్డి, నకిరేకంటి నరేందర్, కొండ వెంకన్నగౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఎమ్మెల్యేగా గెలుపొంది నల్లగొండ నుంచి నకిరేకల్ వెళ్తున్న వేముల వీరేశంకు కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కట్టంగూర్ మండలంలో వేముల వీరేశంకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కంటే సుమారు 10,900 మెజార్టీ లభించింది. 40 పోలింగ్ బూత్‌లో మల్లారం బూత్ మినహా అన్ని బూత్‌లలో వీరేశంకు ఆధిక్యం లభించింది.మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, మాజీ ఎంపీపీలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, శేఖర్, రాజు, శంకర్, గణేశ్ ఉన్నారు.

విజయం సాధించిన అభ్యర్థుల బయోడేటా

నియోజకవర్గం : నల్లగొండ



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పేరు : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
తల్లిదండ్రులు : పాపిరెడ్డి - సుశీలమ్మ
పుట్టిన తేది : 23-5-1963
భార్య : సబిత
కూతురు : శ్రీనిధిరెడ్డి,
గ్రామం : బ్రాహ్మణవెల్లెంల, నార్కట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా
విద్యార్హత : ఇంజనీరింగ్
రాజకీయ ప్రస్థానం : విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చారు. 1986లో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. 1999, 2004, 2009, 2014 నాలుగుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా పని చేశారు. 2018లో ఓటమి పాలయ్యారు. 2019 మార్చిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. 2011లో ఆయన కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుమారుడు పేరున ఫౌండేషన్ ఏర్పాటు చేసి రూ.3.5 కోట్లతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

నియోజకవర్గం : నకిరేకల్



వేముల వీరేశం

పేరు : వేముల వీరేశం
తల్లి, తండ్రి పేరు : మల్లమ్మ, కొండయ్య(లేట్)
పుట్టిన తేదీ : 01-06-1977
కులం : ఎస్సీ మాదిగ
విద్యార్హతలు : ఎంఏ (పోస్ట్ గ్రాడ్యుయేషన్)
వృత్తి : వ్యవసాయం
స్వగ్రామం : ఊట్కూర్ (శాలిగౌరారం మండలం, తుంగతుర్తి నియోజకవర్గం)
కుటుంబం : **భార్య:** పుష్పలత, **కుమారుడు:** విపుల్ కుమార్, **కుమార్తె :** వినూత్న **నివాసం :** నకిరేకల్
పదవులు : విద్యార్థి దశలో 1991లో పీడీఎస్‌యూలో క్రియాశీల కార్యకర్తగా చేరారు. 2001లో జనశక్తిలో చేరి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా కొనసాగుతూ 2006 నుంచి 2008 వరకు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు. తరువాత కొన్నాళ్లు జైలు జీవితం అనంతరం 2009లో టీఆర్‌ఎస్‌లో చేరారు. 2013లో టీఆర్‌ఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతల స్వీకరణ. 2014లో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం, 2018లో కాంగ్రెస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై ఓటమి పాలయ్యారు. గత సెప్టెంబర్ 28న బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక.

నియోజకవర్గం : మునుగోడు



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

పేరు : కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
తల్లిదండ్రులు : కోమటిరెడ్డి పాపిరెడ్డి-సుశీలమ్మ
భార్య : కోమటిరెడ్డి లక్ష్మి
విద్యాభ్యాసం : బీఏ
కుటుంబ సభ్యులు : నలుగురు అన్నలు, నలుగురు అక్కలు
స్వగ్రామం : బ్రాహ్మణ వెల్లంల, నార్కట్‌పల్లి మండలం, నల్లగొండ జిల్లా
కుమారుడు : కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డి
కోడలు : తరుణ్యరెడ్డి
రాజకీయ ప్రస్థానం : కాంగ్రెస్ నుంచి 2009లో భువనగిరి ఎంపీగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా (2016-2018), మునుగోడు ఎమ్మెల్యేగా (2018-2022), 2022 లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా, బీజేపీలో చేరిక. 2022లో జరిగిన ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓటమి. 2023లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిక. తాజాగా మరోసారి మునుగోడు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఘన విజయం.

శ్రీకాంతాచారికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : శ్రీకాంతాచారి అమరత్వంతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి 14వ వర్ధంతిని ఆదివారం పట్టణలలోని ఎన్నెస్పీ క్యాంపులోని అమరవీరులు స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కుమ్మరికుంట్ల సుధాకర్, మురళియాదవ్ , జయరాజ్, మహేష్, హరి, శ్రావణి, రాజు, శ్రీకాంత్, బాల సైదులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా తీర్పును గౌరవిస్తున్నా'

నల్లగొండ: 'ప్రజా తీర్పును గౌరవిస్తున్నా... ఎన్నికల్లో గెలుపోటములు సహజం' అని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఆయన ఆదివారం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. నల్లగొండలో రూ.1,300 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని, వచ్చే ఎమ్మెల్యే వాటిని పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. తాను ఓడిపోయినప్పటికీ ఇక్కడే ఉండి ప్రజలకు అండగా ఉంటానన్నారు. 2014లో పోటీ చేసి ఓటమి పాలయినా నల్లగొండలో ఉన్నానని, తిరిగి 2018లో పోటీ చేసి విజయం సాధించానన్నారు.